# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.08-02-2017 బుధవారం ఉదయం గం.11.00 లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, | సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 06-02-2017. | విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/457- ది.19-01-2017న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను మరియు ది.06-02-2017న జరిగిన స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) తీర్మానములను ధృవపరచుట.

2/458 - విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతి రోజు షుమారు 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరంలో వివిద వార్డుల యందు ఉంచిన డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ట్రాన్సఫర్ స్టేషన్స్‌కు తరలించుట జరుగుచున్నది. ప్రస్తుతం 9 నెంబర్ల బిగ్ టిప్పర్ వాహనములు వినియోగించుట జరుగుచున్నది. ఈ క్రమములో బిగ్ టిప్పర్ వాహనముల యొక్క నిర్వహణ, వీటి కొరకు ఉపయోగించు ఇంధనముల వినియోగము ఇబ్బందికరముగా ఉన్నందున, ఈ బిగ్ టిప్పర్ వాహనముల ద్వారా చెత్తను తరలింపు ప్రక్రియను అవుట్ సోర్సింగ్ చేయుటకు ప్రతిపాదించటమైనది.

సదరు ప్రక్రియను అవుట్ సోర్సింగ్ చేయుట ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు ఈ క్రింద తెలిపిన లాభములు కలుగునని తెలియచేయటమైనది.

1) బిగ్ టిప్పర్ వాహనముల యొక్క రిపేర్ల నిర్వహణ సత్వరమే పూర్తి అగును.
2) ఇంధనము యొక్క వృధా వినియోగము తగ్గుతుంది.
3) డ్రైవర్లు మరియు క్లీనర్ల యొక్క నిర్వహణ మరియు కేటాయింపు భారం తగ్గుతుంది.

ఈ ప్రతిపాదిత వ్యవస్థ నందు టెండరుదారుడు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క ప్రస్తుతం వినియోగించుచున్న బిగ్ టిప్పర్ వాహనములు వినియోగించుకొనుచూ వాటి యొక్క రిపేర్లు, వాహనమునకు కావలసిన ఇందన ఏర్పాట్లు మరియు డ్రైవర్లు, క్లీనర్లను ఏర్పాటు చేసుకొని చెత్తను ట్రాన్సఫర్ స్టేషన్ల నుండి డంపింగ్ యార్డుకు తరలించవలసియున్నది.

సదరు ప్రతిపాదనను 2 నెలలకు చేయుటకుగాను అంచనాలు తయారు చేయగా రూ.47,71,000/-లు అగుచున్నది. కావున విజయవాడ నగరపాలక సంస్థ యొక్క బిగ్ టిప్పర్ వాహనములను వినియోగించుకొని అజిత్‌సింగ్‌నగర్ మరియు ఆటోనగర్ నందు గల ట్రాన్సఫర్ స్టేషన్ల నుండి డంపింగ్ యార్డుకు తరలింపునకు 2 నెలలకుగాను అయిన అంచనాలు మొత్తం రూ.47,71,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ శానిటేషన్ కొరకు కేటాయించబడిన నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలనాపరమైన ఆమోదం కొరకు మరియు టెండర్లు పిలుచుట కొరకు ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.V1-157067/16)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.424, తేది: 23-12-2016 నందు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. సదరు తీర్మానము ప్రకారము పూర్తి సమాచారము యిందుతో జతపర్చడమైనది)

**3/459 -** విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపోకు చెందిన ఈ క్రింద చూపిన Old and un-used scrap materials ను గౌరవనీయులైన మేయర్ గారి ఆదేశముల ప్రకారముగా ఈ క్రింద చూపబడిన విధముగా టెండర్-కమ్-ఓపెన్ ఆక్షన్ ద్వారా వేలము వేయుట జరిగినది.

| Sl. No. | Description | Qty. Approximately | Rate per Each Rs. | Upset value Rs. |
|---|---|---|---|---|
| 1. | Damaged and unused various size of TYRES | 1. 10.00 X 20.00 – 94 Nos.<br>2. 8.25 X 16.00 – 125 Nos.<br>3. JCB 900 X 16 - 8 Nos.<br>4. JCB 16.9 X 28 - 8 Nos. | 200/-<br>175/-<br>225/-<br>350/- | 45,275.00 |
| 2. | Old Un used Empty Drums | 80 Nos.<br>(per Each 20 Kgs. X80 Nos. = 1600 kgs. | 25/- | 40,000.00 |
| 3. | Old Batteries | 1600 kgs.<br>(25 per Kg) | 25/- | 40,000.00 |
| 4. | Old Unused Aluminum | 100 Kgs.<br>Per kg Rs 80/- | 80/- | 8,000.00 |
| 5. | Old Un used Dumper Bins | 1500 Kgs.<br>Per Kg Rs.25/- | 25/- | 37,500.00 |

పైన చూపబడిన విధముగా Old & Un-used scrap materials ను కమీషనర్ గారి అనుమతితో ది.07-10-2016 సాయంత్రం గం.4.00 లకు చీఫ్ ఇంజనీర్ గారి ఛాంబర్ నందు టెండరు-కమ్-ఓపెన్ ఆక్షన్‌ను, టెండర్-కమ్-ఓపెన్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

<u>**టెండరు-కమ్-ఓపెన్ ఆక్షన్ కమిటీ సభ్యులు**</u> :

| Sl.No | Name of the Officer | Designation |
|---|---|---|
| 1 | Sri. Ch.Krishna Murthy | Estate Officer, Member |
| 2 | Sri.P.V.K Bhaskar | Executive Engineer - IV, Member |
| 3 | Sri.Ch.Murali Krishna | Deputy Executive Engineer (Vehicles) Member -Cum – Convener |

ఈ క్రింద పొందుపరచబడిన విధముగా Old and un-used scrap materials కు టెండరుదారులు మరియు ఓపెన్ ఆక్షన్ నందు పాల్గొన్న సభ్యుల వివరములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | Sk.BabaVali | 2. | M/s City Enterprises | 3. | SK.Arif |
| 4. | Sk.Mahaboob Jeelani | 5. | M/s.A.K. Traders | 6. | S.Madhuudaan |
| 7. | Md.Saleem | 8. | Md.Liyakat Ali | 9. | Syed .Ismail |
| 10. | Basher Khan | 11. | Md.Feroz | 12. | Abdul Jabbar |
| 13. | Bashkhan | 14. | M.A.Mannan | 15. | Sk.Fazuluddin |
| 16. | Shaik.Anwar | 17. | Sk.BabaVali | | |

టెండరు-కమ్-ఓపెన్-ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ది.07-10-2016 సాయంత్రం గం.4.00లకు ఈ క్రింద పొందుపరచబడిన వరుస నెం.1, 2, 3, 4 & 5 ఓపెన్ ఆక్షన్ నిర్వహించుట జరిగినది.

**1. Damaged and unused various size of TYRES ( 235 Nos.)**

**VMC Upset Value Rate Rs.45, 275/-**

| Sl.No | Tenderer / Auctioner | Open Auction for Tyres Rs. | Sealed tender Rates Rs. |
|---|---|---|---|
| 1 | Sk.Mahaboob Jeelani | 45,575/- | 35,000/- |
| 2 | S.Madhu Sudan | 47,100/- | 17,000/- |
| 3 | M/s.A.K. Traders | 49,000/- | 42,300/- |
| 4 | SK.Arif | Not Participated | 2,500/- |
| 5 | Abdul Jabbar | **49,100/-** | **51,000/-** |
| 6 | Shaik.Anwar | 47,800/- | 16,000/- |
| 7 | Bash khan | 47,700/- | 10,000/- |
| 8 | M.A. Mannan | 47,600/- | 18,000/- |
| 9 | Sk.Fazuluddin | Not Participated | 17,000/- |
| 10 | Md.Liyakat Ali | 47,400/- | 17,500/- |
| 11 | Syed .Ismail | 47,000/- | 11,500/- |
| 12 | Md.Saleem | 45,475/- | 17,001/- |
| 13 | M/s City Enterprises | Not Participated | 10,000/- |

**2. Old Un-used Empty Drums (80 Nos.) Upset value: Rs.40, 000/-**

| Sl.No | Tenderer / Auctioner | Auction for Empty Drums | Sealed tender Rates per each Rs. |
|---|---|---|---|
| 1 | Sk.Mahaboob Jeelani | Not Participated | **7600/-** |
| 2 | S.Madhu Sudan | Not Participated | 2000/- |

**3. Old Batteries (64 Nos.) Upset value: Rs.40, 000/-**

| Sl.No | Tenderer / Auctioner | Auction for old Un-used Batteries Rs. | Sealed tender Rates Rs. |
|---|---|---|---|
| 1 | Sk.Mahaboob Jeelani | 40,200/- | 15,000/- |
| 2 | S.Madhu Sudan | Not Participated | 3,000/- |
| 3 | M/s.A.K. Traders | 40,100/- | 12,800/- |
| 4 | SK.Arif | Not Participated | 9,600/- |
| 5 | Md.Liyakat Ali | 40,400/- | 9,000/- |
| 6 | Syed .Ismail | **40,500/-** | **17,100/-** |
| 7 | Bash khan | 40,300/- | 6,000/- |
| 8 | M/s City Enterprises | 6000/- | Not Participated |

**4. Old Un-used Aluminum (100Kgs.) upset value: Rs.8, 000/-**

| Sl.No | Tenderer / Auctioner | Auction for Un-used Aluminum Rs. | Sealed tender Rate per Each Rs. |
|---|---|---|---|
| 1 | M/s. A.K. Traders | **8200/-** | **6500/-** |
| 2 | Sk. Mahaboob Jeelani | 8100/- | 5000/- |

**5. Old Un-used Dumper Bins (1500 Kgs.) Upset value: Rs.37, 500/-**

| Sl.No | Tenderer / Auctioner | Auction for old un-used Dumper bins | Sealed tender Rate per Each Rs. |
|---|---|---|---|
| 1 | Sk.Jeelani | Not Participated | 7,500/ |
| 2 | SK.Arif | Not Participated | **16,500/-** |
| 3 | M/s. City Enterprises | Not Participated | 9,000/- |
| 4 | Sk.BabaVali | Not Participated | 10,500/- |

ఓపెన్ ఆక్షన్ ద్వారా హెచ్చు పాడిన పాటదారులు:

1. **Damaged and unused various size of TYRES ( 235 Nos.)**
   Sri Abdul Jabbar Rs.49,100/- (Rupees Forty Nine Thousand and one hundred only). Against upset value Rs.45,275/-

2. **Old Un-used Empty Drums (80 Nos.)**
   Not Participated in the Open Auction due to the Upset value is High rate of market Value due to he cancel the auction by the Tenders.

3. **Old Batteries (64 Nos.)**
   Sri Syed Ismail Rs.40,500/- (Rupees Forty Thousand and Five Hundred only). Against upset value Rs.40,000/-

4. **Old Un-used Aluminum (100 Kgs.):-**
   Sri M/s.A.K.Traders, Rs.8,200/- (Rupees Eight Thousand and Two Hundred only). Against upset value Rs.8,000/-

5. **Old Un-used Dumper Bins (1500 Kgs.)**
   Not Participated in the Open Auction due to the Upset value is High rate of market Value due to he cancel the auction by the Tenders.

సీల్డ్ టెండరు నందు అత్యధికముగా రేట్లను కోట్ చేసిన టెండరుదారులు

1) **Damaged and un-used various size of TYRES ( 235 Nos.)**
   Sri Abdul Jabbar Rs.51,000/- (Rupees Fifty one Thousand only). Against upset value Rs.45,275/-

2) **Old Un-used Empty Drums (80 Nos.)**
   Sri SK. Mahoboob Jeelani Rs.7,600/- (Rupees Seven Thousand and Six hundred only). Against upset value Rs.40,000/-

3) **Old Batteries (64 Nos.)**
   Sri Md.Saleem, Rs.17,100/- (Rupees Seventeen Thousand and one Hundred only). Against upset value Rs.40,000/-

4) **Old Un-used Aluminum (100 Kgs.)**
   Sri M/s.A.K.Traders, Rs.6,500/-
   (Rupees Six Thousand and Five Hundred only). Against upset value Rs.8,000/-

**5) <u>Old Un-used Dumper Bins (1500 Kgs.)</u>**
Sri Sk.Arif Rs.16,500/- (Rupees Sixteen Thousand and Five Hundred only).
Against upset value Rs.37,500/-

Old & Un-used Scrap materials వేలము కమిటీ వారు ఈ క్రింద పొందుపరచబడిన వాటి విధముగా నిర్దేశించినారు:

| Sl. No. | Description | Qty. | Upset value Rs. | Auctioner / Tender Highest Amount Rs. | Sealed Tender Rs. | Name of the Auctioner / Tenderer |
|---|---|---|---|---|---|---|
| 1. | Damaged and un-used various size of Tyres | 235 Nos. | 45,275.00 | 49,000.00 | **51,000.00** | Sri Abdul Jabbar |
| 2. | Old Un-used Empty Drums | 80 Nos. | 40,000.00 | Not Participated | 7,600.00 | Sri SK.Mahoboob Jeelani |
| 3. | Old Batteries | 64 Nos. | 40,000.00 | **40,500.00** | 17,100.00 | Sri Syed.Ismail |
| 4. | Old Un-used Aluminum | 100 Kgs. | 8,000.00 | **8,200.00** | 6,500.00 | M/s A.K.Traders |
| 5. | Old Un-used Dumper Bins | 1500 Kgs. | **37,500.00** | Not Participated | 16,500.00 | Sri SK.Arif |

కావున, పై రేట్లపై Old & Un-used Scrap materials వేలము కమిటీ వారు ఈ క్రింది విధముగా సూచించినారు:

<u>Option (A)</u>:-

వరుస నెం.1, 3 & 4 టెండరు-కమ్-ఆక్షన్ ద్వారా వచ్చిన గరిష్ఠ ధరకు అమ్ముటకు సిఫారసు చేసినారు.

<u>Option (B):-</u>

వరుస నెం.2 & 5 scrap materials ను టెండరు-కమ్-ఆక్షన్ ద్వారా రద్దుపరచి మరల టెండరు పిలువవలసినదిగా సిఫార్సులు చేసినారు.

కావున, సదరు Old & un-used materials కమిటీ వారి ప్రకారముగా పైన పేర్కొనబడిన విధముగా వరుస నెం.1, 3 & 4 scrap materials ను వాటి ఎదురుగా పేర్కొనబడిన ధరకు అమ్ముటకు మరియు వరుస నెం.2 & 5 scrap materials ను టెండరుదారులు ఓపెన్ ఆక్షన్ ద్వారా ఎవరు పాల్గొనలేదు. కాబట్టి మరల టెండరు-కమ్-ఓపెన్ ఆక్షన్ ద్వారా టెండరు పిలుచుటకు తగు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.నెం.వి1-123164/14)

4/460 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానీపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, రాజీవ్‌గాంధీ యం.సి.వి. హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, గాంధీజీ మినీ క్లాత్ మార్కెట్, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్** నందలి ఈ దిగువ తెలిపిన విధముగా షాపుల లీజు కాలములు పూర్తి

అయినందున మరియు సదరు షాపుల లీజుకాలములు 25 సంవత్సరముల లోపున ఉన్నవి. (షాపుల వారి జాబితా జతపరచడమైనది)

| S. No. | Name of the Complex | Total No. of Shops to be renewed | Shopwise No. of Spells has to be renewed | | Total Difference amount arise of the renewal per month Rs. |
|---|---|---|---|---|---|
| | | | No. of Shops | No. of Spells | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Ghantasala Venkateswara Rao Commercial Complex | 2 | 2 | 1 | 205 |
| 2 | Bhavanipuram M.C. Shopping Complex | 5 | 5 | 1 | 794 |
| 3 | Rajeev Gandhi MCV Wholesale Vegetable Market | 39 | 39 | 1 | 22,473 |
| 4 | Kaleswara Rao M.C.General Market Shopping Complex | 27 | 26 | 1 | 24,727 |
| | | | 1 | 2 | 1,686 |
| 5 | Kakaraparthi Bhavannarayana Commercial Complex | 8 | 8 | 1 | 8,664 |
| 6 | Gandhiji Mini Cloth Market | 21 | 21 | 1 | 13,818 |
| 7 | Ramgopal Satram Stalls | 1 | 1 | 1 | 498 |
| 8 | Hanumantharaya Fish Market | 4 | 4 | 1 | 1,418 |
| 9 | New Kaleswara Rao General Market | 321 | 17 | 1 | 7,402 |
| | | | 6 | 2 | 4,653 |
| | | | 298 | 3 | 42,624 |
| **TOTAL** | | **428** | | | **1,28,962** |

అందువలన, ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు (షాపుల లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది) రెన్యూవల్ చేయవలసియున్నది. సదరు షాపులకు ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% పెంపుదలచేసి, నెలసరి అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవాపన్ను / భవిష్యత్‌లో ప్రభుత్వము వారు నిర్ణయించు రేట్ల ప్రకారము యితర పన్నులతో కలిపి లీజుదారులు అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలము వరకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.N1-159374/2016)

5/461 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానీపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, లాల్ బహదూర్ శాస్త్రి యం.సి. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, పాదుర్తి సుందరమ్మ హై స్కూల్ షాపింగ్ కాంప్లెక్సు, చిట్టినగర్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్సు, చిట్టినగర్ కమర్షియల్ కాంప్లెక్సు-2, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు**

**జనరల్ మార్కెట్, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ క్యాంటీన్, కె.బి.యన్ కాంప్లెక్సు దగ్గర గల డ్వాక్వా బజార్ స్టాల్, గాంధీజీ మిని క్లాత్ మార్కెట్** నందలి కొన్ని షాపులు లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల లీజుకాలము 25 సంవత్సరముల లోపున ఉన్నవి.

ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు రెన్యూవల్ చేయవలసియున్నది.

సదరు ప్రతిపాదనలపై స్థాయీ సంఘము వారు "స్థాయీ సంఘము వారి పరిశీలనార్థము వాయిదా వేయడమైనది" అని తీర్మానము నెం.7/125, ది.27-06-2016 ద్వారా తీర్మానము ఆమోదించినారు.

తదుపరి, విజయవాడ నగరములో కృష్ణా పుష్కరములు-2016 సందర్భముగా రోడ్లు వెడల్పుచేయు సమయమున, కనకదుర్గా ఫ్లై ఓవర్ నిర్మాణము కొరకు కొన్ని కాంప్లెక్సులు మరియు కొన్ని షాపులు తొలగించినారు. తొలగించిన షాపులను తీసి, మిగిలిన షాపులకు (షాపుల యొక్క లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది) అనగా ప్రస్తుతము వ్యాపారము జరుగుచున్న షాపులకు గల ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదలచేసి, లీజుదారులు అద్దెతోపాటు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవా పన్ను / భవిష్యత్‌లో ప్రభుత్వము వారు నిర్ణయించిన రేట్ల ప్రకారము యితర పన్నులతో కలిపి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N1-127850/2016)

6/462 - విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 42 ఆమోదించబడిన సీనియర్ అసిస్టెంట్ల పోస్టులు కలవని సదరు పోస్టులను జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ / జూనియర్ స్టెనోల క్యాడర్ వారికి ప్రమోషన్లు యిచ్చుట ద్వారా భర్తీ చేయవలసియున్నది.

సీనియర్ అసిస్టెంట్ల నుండి సూపరింటెండెంట్లుగా
ప్రమోషన్ యివ్వగా ఏర్పడే ఖాళీలు = 6

అంతేకాకుండా 2017వ సంవత్సరములో పదవీ విరమణ చేయుట మూలముగా 6 ఖాళీలు వచ్చే అవకాశములు కలవు. అదే విధముగా ప్రస్తుతము వున్న మూడు మునిసిపల్ కమీషనరు గ్రేడు-2 భర్తీ చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరినందున, వెరశి ఈ సంవత్సర కాలములో దాదాపు 15 ఖాళీలు భర్తీ చేయవలసివున్నది.

ఎ.పి.సబార్డినేట్ సర్వీస్ రూల్సు నందలి రూలు 6B ననుసరించి పోస్టులు భర్తీచేయునపుడు రాబోవు ఖాళీలు మరియు దీర్ఘకాలిక శెలవులో వున్న ఖాళీలను పరిగణనలోనికి తీసుకొనవచ్చును. అంతేకాకుండా భవిష్యత్తులో ఏర్పడబోవు ఖాళీల సంఖ్యలో 10% మందితో కలిపి ప్యానల్ తయారు చేయవలసియున్నందున 17 మందితో కూడిన ప్యానల్‌ను ఆమోదము

కొరకు సమర్పించడమైనది.

| వరుస నెం. | పేరు | హోదా | పుట్టిన తేది | జూనియర్ అసిస్టెంట్ / టెపిస్ట్ / జూనియర్ స్టెనో క్యాడర్‌లో చేరిన తేది | సామాజిక వర్గము | అకౌంట్ టెస్టు ఉత్తీర్ణులు అయినారా లేదా | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | శ్రీ బి.పి. జయచంద్ర | జూనియర్ అసిస్టెంట్ | 16-12-1957 | 26-09-1990 | SC | లేదు. (45 సం.లు దాటినందున మినహాయింపు ఉన్నది) | 1) Penalty of stoppage of 3 annual grade increments imposed with cumulative effect, vide pro C24-54501/05, dt 24.1.08. 2) Penalty of stoppage of 3 annual grade increments imposed without cummulative effect vide pro C24-43211/03, Dt.19.3.08. 3) One annual grade increment imposed without cummulative effect vide C24-128419/2016, dt 3.11.16. |
| 2 | శ్రీ ఎ. ప్రసాద రావు | టైపిస్టు | 02-01-1962 | 04-11-1992 | OC | ఉత్తీర్ణులు అయినారు | |
| 3 | శ్రీ ఎమ్. మెహర్‌బాబా | జూనియర్ స్టెనో | 22-7-1964 | 13-5-1993 | OC | ఉత్తీర్ణులు అయినారు | |
| 4 | శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి | జూనియర్ స్టెనో | 09-09-1964 | 11-5-1993 | OC | ఉత్తీర్ణులు అయినారు | |
| 5 | శ్రీమతి ఎస్.భారతి | జూనియర్ స్టెనో | 10-6-1970 | 12-5-1993 | BC (B) | ఉత్తీర్ణులు అయినారు | |
| 6 | శ్రీ బి.ఎస్. భాస్కర్ | జూనియర్ అసిస్టెంట్ | 5-1-1973 | 8-7-1993 | OC | ఉత్తీర్ణులు అయినారు | 1) Charges pending vide Charge Memo No.Rc.C7-138612/2010 dt.30-06-2012. 2) Kept under suspension from 8.11.2016 vide C24-152445/16. |
| 7 | శ్రీ పి. మధు సూధనరావు | జూనియర్ అసిస్టెంట్ | 28-10-1967 | 12-08-1993 | OC | ఉత్తీర్ణులు అయినారు | 1) Awarded punishment of reduction to lower stage in time scale for a period of 3 years vide pro C24-140762/15 Dt.22.12.2015. 2) Charges are pending inconnection with non furnishing of records in TP Section (File No. C1-124865/16 ). |
| 8 | శ్రీమతి కె.ధనలక్ష్మి | జూనియర్ స్టెనో | 26-7-1965 | 26-8-1993 | OC | ఉత్తీర్ణులు అయినారు | |
| 9 | శ్రీ మతి కె.ఝూన్సీరాణి | జూనియర్ స్టెనో | 2-12-1972 | 29-06-1994 | SC | ఉత్తీర్ణులు అయినారు | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|
| 10 | శ్రీ పి.శ్రీనివాస చక్రవర్తి | జూనియర్ అసిస్టెంట్ | 10-11-1963 | 13-06-1995 | OC | ఉత్తీర్ణులు అయినారు | Physically Challenged Person |
| 11 | శ్రీమతి డి.రోజ్‌లిన్ | జూనియర్ అసిస్టెంట్ | 10-8-1973 | 13-06-1995 | BC-C | ఉత్తీర్ణులు అయినారు | |
| 12 | శ్రీ వి.లక్ష్మీ నారాయణ | జూనియర్ అసిస్టెంట్ | 14-5-1962 | 07-08-1995 | BC-D | లేదు (45 సం.లు దాటినందున మినహాయింపు ఉన్నది) | |
| 13 | శ్రీ వి.ఐ.లెనిన్ | జూనియర్ అసిస్టెంట్ | 22-7-74 | 11-08-1995 | SC | ఉత్తీర్ణులు అయినారు | Charges pending Irregularities in lease of new K.G. Market Cellar Parking. (File No. C1 131365/15). |
| 14 | శ్రీమతి ఎమ్. మాధురి | జూనియర్ అసిస్టెంట్ | 25-1-1977 | 6-10-1995 | SC | ఉత్తీర్ణులు అయినారు | |
| 15 | శ్రీమతి పి.యస్.ఉమా మహేశ్వరి | జూనియర్ అసిస్టెంట్ | 17-08-1973 | 19-10-1995 | SC | ఉత్తీర్ణులు అయినారు | |
| 16 | శ్రీ కె.వినయ్ కుమార్ | జూనియర్ అసిస్టెంట్ | 01-06-1975 | 30-11-1995 | BC-C | ఉత్తీర్ణులు అయినారు | |
| 17 | శ్రీ వి. శ్రీనివాసరాజు | జూనియర్ అసిస్టెంట్ | 04-06-1965 | 05-01-1996 | OC | ఉత్తీర్ణులు అయినారు | |

G.O.Ms.No.5 ది.04-02-2003 మరియు G.O.Ms.No.2 ది.09-01-2004 ప్రకారము 5 పోస్టులకు మించి వున్న అన్ని ప్రమోషన్ పోస్టుల యందు ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నది. ప్రస్తుతము నగరపాలక సంస్థ నందు 42 మంజూరు అయిన సీనియర్ అసిస్టెంటు పోస్టులు వుండగా కమ్యూనిటీ అడక్వసీ ప్రకారము SC-15%, ST-6% PHC-3 పోస్టులు పూరించవలసినది. కావున SCలు (6.3) అనగా 6గురు, STలు (2.52) అనగా 3 పోస్టులు వుండవలసియున్నది, PHC (1.26) అనగా 1 పోస్టు. ప్రస్తుతము రోస్టరు పాయింట్ 55 నుండి భర్తీ చేయవలసియున్నది.

ప్రస్తుతము SCల కమ్యూనిటీ అడక్వసీ సరిపోయినది. ST ఇద్దరు మాత్రమే వున్నందున ఒక ST పోస్టు భర్తీ చేయవలసియున్నది. మరియు రోస్టరు నందు 58వ పాయింటు ST (WOMEN) కు కేటాయించబడివున్నందున ST గా భర్తీచేయవలసిన ఒక పోస్టును వ.నెం.61 నందు వున్న శ్రీమతి ఎమ్.రమణ, టైపిస్టు వారిని ST (WOMEN) కోటా క్రింద భర్తీచేయవచ్చును. ఆ విధముగా చేయుటవలన STఅడక్వసీ పూర్తి అగును.

రోస్టరు నందు 56వ పాయింటు PHC (G.O.Ms.No.42 dt.19-10-2011) ప్రకారము వారిచే భర్తీచేయవలసియున్నందున వ.నెం.12 నందు వున్న శ్రీ పి.ఎస్.చక్రవర్తి, జూనియర్ అసిస్టెంటు వారిని PHC కోటా క్రింద రోస్టరు రిజిష్టరు పాయింటు ప్రకారము 56వ స్థానము నందు భర్తీచేయవచ్చును.

పై పేర్కొనిన 17 మందితో కూడిన జనరల్ ప్యానల్‌ను ఆమోదము కొరకు మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.C1-41594/2004)

7/463 - విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతి రోజు సుమారుగా 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరములో వివిధ వార్డుల యందు ఉంచిన డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించి చెత్తను బిగ్ టిప్పర్ వాహనాల ద్వారా పాతపాడు డంపింగ్ యార్డ్‌కు తరలించుట జరుగుచున్నది.

ప్రస్తుతం నగరపాలక సంస్థ యొక్క సొంత బిగ్ టిప్పర్ వాహనములకు పునరావృత రిపేర్లు వచ్చుచున్నందున 4 వాహనములతో మాత్రమే రోజూ ఉత్పన్నమగుచున్న చెత్తను తరలింపు ప్రక్రియ జరుగుచున్నది. పాతపాడు డంపింగ్ యార్డ్‌కు వెళ్ళు మార్గము పూర్తిగా పాడైపోవుట వలన నగరపాలక సంస్థ బిగ్ టిప్పర్స్ పూర్తిగా మరమ్మత్తులకు లోనగుచున్నవి. కావున, వీటిని అధిగమించుటకు కమీషనర్ గారు బిగ్ టిప్పర్స్ (10 టైర్స్) కాంట్రాక్ట్ పద్దతిపై తీసుకొనవలసినదిగా ఆదేశించినారు.

కావున, నగరములో ఉత్పన్నమగుచున్న చెత్తను సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుండి పాతపాడు డంపింగ్ యార్డ్‌కు చెత్తను బిగ్ టిప్పర్ వాహనముతో తీసుకొనివెళ్ళుటకు కాంట్రాక్ట్ పద్దతిపై అంచనాలు తయారు చేయడమైనది. అంచనాల విలువ రూ.49,99,700/-లు.

కావున, పైన పేర్కొనబడిన విధంగా చెత్తను సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుండి డంపింగ్ యార్డ్‌కు బిగ్ టిప్పర్ ద్వారా తరలించుటకు కాంట్రాక్ట్ పద్దతిపై తీసుకొనుటకుగాను అగు అంచనాల విలువ రూ.49,99,700/-లకు పరిపాలన ఆమోదము కొరకు, టెండర్ పిలుచుటకు మరియు ఈ అంచనాలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి ఖర్చు చేయుటకు స్థాయీ సంఘము వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కోరుతూ ముందుంచటమైనది.
(ఆర్‌సి.వి1-152331/2016)

8/464 - విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతి రోజు సుమారుగా 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరములో వివిధ వార్డుల యందు ఉంచిన డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించి చెత్తను బిగ్ టిప్పర్ వాహనాల ద్వారా పాతపాడు డంపింగ్ యార్డ్‌కు తరలించుట జరుగుచున్నది.

ప్రస్తుతం నగరపాలక సంస్థ యొక్క సొంత బిగ్ టిప్పర్ వాహనములకు పునరావృత రిపేర్లు వచ్చుచున్నందున 4 వాహనములతో మాత్రమే రోజూ ఉత్పన్నమగుచున్న చెత్తను తరలింపు ప్రక్రియ జరుగుచున్నది. పాతపాడు డంపింగ్ యార్డ్‌కు వెళ్ళు మార్గము పూర్తిగా పాడైపోవుట వలన నగరపాలక సంస్థ బిగ్ టిప్పర్స్ పూర్తిగా మరమ్మత్తులకు లోనగుచున్నవి. కావున, వీటిని అధిగమించుటకు కమీషనర్ గారు బిగ్ టిప్పర్స్ (10 టైర్స్) కాంట్రాక్ట్ పద్దతిపై తీసుకొనవలసినదిగా ఆదేశించినారు.

కావున, నగరములో ఉత్పన్నమగుచున్న చెత్తను ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుండి పాతపాడు డంపింగ్ యార్డ్‌కు చెత్తను బిగ్ టిప్పర్ వాహనముతో తీసుకొనివెళ్ళుటకు కాంట్రాక్ట్ పద్దతిపై అంచనాలు తయారు చేయడమైనది. అంచనాల విలువ రూ.49,99,700/-లు.

కావున, పైన పేర్కొనబడిన విధంగా చెత్తను ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుండి డంపింగ్ యార్డ్‌కు బిగ్ టిప్పర్ ద్వారా తరలించుటకు కాంట్రాక్ట్ పద్దతిపై తీసుకొనుటకుగాను అగు అంచనాల విలువ రూ.49,99,700/-లకు పరిపాలన ఆమోదము కొరకు, టెండర్ పిలుచుటకు మరియు ఈ అంచనాలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి ఖర్చు చేయుటకు స్థాయీ సంఘము వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కోరుతూ ముందుంచటమైనది.
(ఆర్‌సి.వి1-152332/2016)

9/465 - విజయవాడ నగరములో మధురానగర్ మెయిన్ రోడ్డును మధురానగర్ బ్రిడ్జికి కలుపుటకుగాను వెడల్పు చేయుటకు అవసరమైన ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు ఎస్టిమేషన్ వేయుటకు ప్రతిపాదిత ఇంజనీరింగ్ శాఖకు పంపగా ఇ.ఇ-II గారు ఆర్.సి.E-II/164034/08, ది.26-08-2015 గల నోటు ద్వారా మొత్తం 18 నిర్మాణాలు ఈ క్రింద తెలిపిన వారిని తొలగించుటకు, వారి నిర్మాణాల విలువను మధింపు చేసి పంపియున్నారు.

| వ. నెం. | భవన యజమాని పేరు | డోర్ నెం. | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వారు నిర్ణయించిన స్ట్రక్చరల్ కంపెన్సేషన్ (రూపాయలు) | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | సి.హెచ్.గోవిందమ్మ, భర్త: సురేష్ బాబు | 21-9-17 | 4,63,948-00 | 4,63,948-00 చెల్లించడమైనది. |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | గద్దె రామ మోహనరావు, తండ్రి: వెంకట రమణ | 21-9-15/1 | 5,44,808-00 | |
| 3 | జి.శ్రీనివాసరావు మరియు జి.సురేష్ బాబు (పెట్రోల్ బంక్) | 21-9-15/1 | 39,499-00 | |
| 4 | యం.పావని భర్త: శ్రీనివాస్ | 21-9-16 | 2,51,593-00 | |
| 5 | స్నేహ అపార్ట్‌మెంట్ | 21-9-14A | 1,98,861-00 | |
| 6 | పుష్పాల ఆంజనేయ ప్రసాద్ రావు, తండ్రి: లావయ్య | 21-9-14 | 6,56,653-00 | 6,56,653-00 చెల్లించడమైనది. |
| 7 | పి.పంచనాదం, తండ్రి: లక్ష్మీ నారాయణ | 21-9-13/1 | 4,40,356-00 | 4,40,356-00 చెల్లించడమైనది. |
| 8 | పి.పద్మ, భర్త: మదన్ మోహన్ | 21-9-13 | 4,19,445-00 | |
| 9 | సాయిబాబా టెంపుల్ | Nil | 91,637-00 | |
| 10 | రామాలయం టెంపుల్ | Nil | 60,038-00 | |
| 11 | టి.రమ్యసాయి తండ్రి: అశోక్ కుమార్ | 21-9-12A/1 | 91,113-00 | |
| 12 | టి.రమ్యసాయి తండ్రి: అశోక్ కుమార్ | 21-9-12A/1 | 87,578-00 | |
| 13 | టి.రమ్యసాయి తండ్రి: అశోక్ కుమార్ | 21-9-12A/1 | 74,618-00 | |
| 14 | టి.ఆశోక్ కుమార్ తండ్రి:సత్యనారాయణ | 21-9-12A | 1,91,273-00 | |
| 15 | టి.శ్రీధర్, తండ్రి: సాంబశివరావు | 21-9-12A | 2,63,425-00 | |
| 16. | జి.నాగేశ్వరరావు తండ్రి: కోటేశ్వర రావు | 21-9-14 | 1,96,491-00 | |
| 17 | యస్.కె.సంపత్ కుమార్ తండ్రి: ఆనంద రావు | 21-9-12A | 2,43,477-00 | |
| 18 | రత్నా గార్డెన్స్ | 21-9-12A | 5,08,060-00 | |
| | **మొత్తము:** | | **48,22,873-00** | |

పైన తెలిపిన నిర్మాణాలలో వరుస నెంబర్లు: 1,6,7 లకు చెందిన భవన యజమానుల నష్ట పరిహారము ఇంజనీరింగు శాఖవారు వేసిన ఎస్టిమేషన్ ప్రకారం అత్యవసరమైనందున ముందుగా చెల్లించడమైనది. ఆడిట్ విభాగం వారి అభ్యంతరముపై మధురానగర్ మెయిన్ రోడ్డును బ్రిడ్జికి కలుపుచూ వెడల్పు చేయుటకు గాను తొలగించిన నిర్మాణాలకు ఇ.ఇ-II గారి ద్వారా ఎస్టిమేషన్ వేసిన విధంగా మొత్తం 18 మందికి రూ. **48,22,873-00** నష్టపరిహారం చెల్లించుటకు గాను నిధులు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-150935/15)

10/466 - విజయవాడ నగర పరిధిలో పట్టణ ప్రణాళికా విభాగము, విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా 1 టౌన్ మరియు 2 టౌన్ ఏరియాలకు సంబంధించి రెండు ఎన్‌క్రోచ్‌మెంటు వ్యానులపై 59 ఎలక్షన్ డివిజన్లలో రోడ్డు వైడెనింగు పనులు / జంక్షను అభివృద్ధి పనులు చేపట్టుచున్నందున మరియు రోడ్లను ఆక్రమించి, అక్రమ ఆక్రమణలను నిర్మించిన భవనముల స్లాబులను తొలగించుట, బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, పుష్ కార్టులు వగైరాలు తొలగించుటకు సంబంధించిన పనిని నిర్వర్తించుటకు 1. బంగారు

తల్లి మదర్ థెరిస్సా సొసైటీ (రిజిష్టరు నెం.134/12) వారి మరియు 2. ఉమా మహిళా డ్వాక్రా గ్రూపు 77-94-12, రాధానగర్, పాయకాపురం, విజయవాడ-15 అను పేర్లు గల రెండు గ్రూపులు వారికి డిసెంబరు 2015 నుండి జూలై 2016 వరకు అనుమతి మంజూరు కాబడి పనిని అప్పగించగా ఎటువంటి ఆటంకములేక పనిని నిర్వర్తించుట జరిగినది. 1. శ్రీమతి టి.రమణమ్మ, ప్రెసిడెంటు, బంగారుతల్లి మదర్ థెరిస్సా సొసైటీ 2. శ్రీమతి పి.సత్యవతి, ప్రెసిడెంటు, ఉమా మహిళా డ్వాక్రా గ్రూపుల వారికి వర్క్ కాంట్రాక్టును అనగా ఒక్కొక్క వ్యానుపై 15 మంది సభ్యులు చొప్పున 2 వ్యానులకు కలిపి మొత్తం 30 మంది సభ్యులు తల ఒక్కింటికి రోజుకు రూ.300/-లు చొప్పున (300 x 30 = Rs. 9,000 x 30 x1 నెలకి = రూ. 2,70,000/-) నెల ఒక్కింటికి ఒక్కొక్క గ్రూపునకు రూ.1,35,000/-లు చొప్పున రెండు గ్రూపులకు నెలకు మొత్తము వ్యయము రూ.2,70,000/- అగును.

కావున, పైన తెలిపిన రెండు గ్రూపుల వారికి డిసెంబరు 2015 నుండి జూలై 2016 వరకు అనుమతి మంజూరు కాబడినది. కానీ ప్రస్తుతము ఇంకనూ రోడ్డు వైడెనింగులు అనగా కెనాల్ రోడ్డు, దేవీనగరు 8వ లైను, ఎం.జి.రోడ్డు, కె.టి.రోడ్డు మొదలైన రోడ్లు వెడల్పు చేయుటలో భాగంగా వున్న ఆక్రమణలను తొలగించుటకు రెండు గ్రూపుల వారి సేవలు మరియొక సంవత్సర కాలముపాటు అవసరమైయున్నది. అనగా ది.1-08-2016 నుండి ది.31-07-2017 వరకు పై రెండు గ్రూపుల వారి సేవలు ఒక్కొక్క వ్యానుపై 15 మంది సభ్యులు చొప్పున 2 వ్యానులకు కలిపి మొత్తం 30 మంది సభ్యులు తల ఒక్కింటికి రోజుకు రూ.300/-లు చొప్పున (300 x 30 = Rs. 9,000 x 30 x1 నెలకి = రూ.2,70,000/-) నెల ఒక్కింటికి ఒక్కొక్క గ్రూపునకు రూ.1,35,000/-లు చొప్పున రెండు గ్రూపులకు నెలకు మొత్తము వ్యయము రూ.2,70,000/- లతో మరియు వారికి నిర్దేశించిన షరతులకు లోబడి అనుమతి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc-G2-144689/2015)

11/467 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms.No.43, HM & FW డిపార్టుమెంటు, తేది: 28-04-2016 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న 17 అర్బన్ హెల్త్ సెంటర్లను e-UPHC లుగా అప్-గ్రేడ్ చేయుచూ సదరు అర్బన్ హెల్త్ సెంటర్లను కమీషనర్ ఆఫ్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధీనములో తీసుకొనవలసినదిగా ఉత్తర్వులు జారీచేసియున్నారు.

పై తెలిపిన ఉత్తర్వులను అనుసరించి కౌన్సిల్ తీర్మానము నెం.9/358, తేది: 25-11-2016 నందు పేర్కొన్న Sl.No.6, 7 & 8లలో గల గవర్నమెంట్ బిల్డింగ్‌లో వున్న UHC లను స్వాధీనపరచుకొనుటకు మరియు ప్రైవేటు బిల్డింగ్ అయినచో బిల్డింగ్ ఓనర్‌తో DM & HO అగ్రిమెంట్ అగుట: ప్రస్తుతము UHC లలో పనిచేయుచున్న సిబ్బంది యావన్మందికి డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీల ద్వారా పేమెంట్ చేయుట: UPHC లలో ఉన్నటువంటి సామగ్రి, మందులు, ఫర్నిచర్ మరియు ఇతర ఆస్తులు స్వాధీనపరచుకొని ఇన్‌వెంటరీ రిజిస్టర్‌లో నమోదు చేయుట ఇవన్నియూ Rc.No.Spl.NUHM/2016-17, dt.23-07-2016 ద్వారా డిస్ట్రిక్ట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్, కృష్ణా, మచిలీపట్నం వారికి స్వాధీనపరచడమైనది.

డిస్ట్రిక్ట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్, కృష్ణా, మచిలీపట్నం వారు అర్బన్ హెల్త్ సెంటర్లను అపోలో వారికి అప్పగించగా అర్బన్ హెల్త్ సెంటర్ల డాక్టర్లు M.B.B.S., కానందున వారి సేవలను తిరస్కరించినారు.

మురికివాడలలో గల ఆయుర్వేదిక్ హాస్పిటల్స్‌లో డాక్టర్లు లేనందున, పేద, బడుగు, అల్ప ఆదాయ వర్గాల వారు విజయవాడ నగరపాలక సంస్థ ఉచితముగా అందించు వైద్య సేవల కొరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

శ్రీమతి కోసూరు శైలజ, 20వ డివిజన్ కార్పోరేటర్ గారు మరియు శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ డివిజన్ కార్పోరేటర్ గారు విజయవాడ పరిధిలో వున్న 10 ఆయుర్వేద వైద్యుల పోస్టులు ఖాళీగా వున్నవనియు, అర్బన్ హెల్త్ సెంటర్లలో వున్న డాక్టర్లను అపోలో వారు తీసుకోనందున, వారిని ఆయుర్వేద వైద్యశాలలో సేవలు కొనసాగించుటకు కోరియున్నారు. సదరు విషయమును కౌన్సిల్ వారి ముందు ప్రతిపాదించగా తీర్మానము నెం.82/431; 86/435; dt.25-11-2016 ప్రకారము ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.82/431; 86/435; dt.25-11-2016 ప్రకారము అర్బన్ హెల్త్ సెంటర్లలో వున్న డాక్టర్ల సేవలను అపోలో హాస్పిటల్ వారు తిరస్కరించినందున వారిని విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన యునాని ఆయుర్వేదిక్ డిస్పెంసరీలలో పునరుద్దరించవలసినదిగా ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్, M.A & U.D. డిపార్టుమెంట్ వారిని ఎఫ్.1-157619/2016, తేది: 17-01-2017 ద్వారా కోరడమైనది.

**అర్బన్ హెల్త్ సెంటర్లలో వున్న డాక్టర్ల వివరములు** :

| Sl. No. | Name of the Medical Officer | Date of joining in VMC | Qualification |
|---|---|---|---|
| 1 | Dr. V.Aruna Kumari | 12-01-2007 | BAMS - 1987 |
| 2 | Dr. V.Murali Mohan | 01-10-2009 | BAMS - 1987 |
| 3 | Dr. V.Suseela | 20-10-2010 | BAMS - 1988 |
| 4 | Dr. D.Razia | 01-07-2011 | BAMS - 2006 |
| 5 | Dr. P.Ravindra Babu | 18-11-2012 | BAMS - 1991 |
| 6 | Dr. N.Dharani Kumar | 01-07-2012 | BAMS - 2000 |
| 7 | Dr. Ch.Prathima | 16-10-2014 | BAMS - 2011 |
| 8 | Dr. G.G. Manoj | 06-12-2014 | BAMS - 1987 |
| 9 | Dr. M.Satyanarayana | 06-09-2015 | BAMS - 1994 |
| 10 | Dr. P.V.Bhavani Durga Prasad | 29-02-2016 | BAMS - 1987 |
| 11 | Dr. V.Sai Neela Kumari | 10-04-2012 | BMSH (Homeopathy - 1986) |

ప్రస్తుతము డా. వై.రమేష్ (ఆయుర్వేదిక్) గారికి G.O.Rt.No.96, dt.16-02-2015 ప్రకారము స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.44, తేది: 24-04-2015 ప్రకారము నెలకు రూ.18,000/-ల చొప్పున చెల్లించుచున్నాము.

కావున, అదే పద్ధతిపై పై తెలిపిన వారిని ప్రభుత్వము జారీ చేయు ఉత్తర్వులు వచ్చు వరకు తాత్కాలికముగా ఔట్ సోర్సింగ్ పద్ధతిపై యునాని ఆయుర్వేదిక్ డిస్పెంసరీలలో నెలకు హానరోరియంగా రూ.18,000/-లతో చెల్లించుటకు కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.1-157960/2016).

12/468 - విజయవాడ నగరపాలక సంస్థ నందలి అర్బన్ కమ్యూనిటీ విభాగము నందు 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్సు కాంట్రాక్ట్ పద్ధతిన నెలకు రూ.9,000/-లు గౌరవ వేతనముపై జూలై, 2009 నుండి క్షేత్ర స్థాయిలో కార్యకలాపములు నిర్వహించుచున్నారు. సదరు వారికి మెప్మా వారి లెటర్ నెం.Rc.617 / MEPMA / 2014, ది.8-11-2016 ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms. No.151, ది.8-11-2016 ప్రకారం వారి వేతనం రూ.9,000/-ల నుండి రూ.15,000/-లకు పెంపుదల చేయవలసినదిగా ఉత్తర్వులు యిచ్చియున్నారు.

| *వరుస నెం.* | *కమ్యూనిటీ ఆర్గనైజర్ పేరు* | *గౌరవ వేతనము పెంపుదల* | | *రిమార్కులు* |
|---|---|---|---|---|
| | | *నుండి* | *వరకు* | |
| 1 | బి.సుబ్రహ్మణ్యం | రూ.9,000/- | రూ.15,000/- | |
| 2 | ఎ.పి.ఎస్.సుగుణ | రూ.9,000/- | రూ.15,000/- | |
| 3 | జి.ఎస్.సుజాత | రూ.9,000/- | రూ.15,000/- | |
| 4 | ఆర్.డి.వి.కిశోర్ | రూ.9,000/- | రూ.15,000/- | |
| 5 | కె.విద్యాసాగర్ | రూ.9,000/- | రూ.15,000/- | |
| 6 | సిహెచ్.నాగమణి | రూ.9,000/- | రూ.15,000/- | |
| 7 | ఎన్.ఎన్.వి.కనకదుర్గ | రూ.9,000/- | రూ.15,000/- | |
| 8 | ఎమ్.కొండబాబు | రూ.9,000/- | రూ.15,000/- | |

| | | | | |
|---|---|---|---|---|
| 9 | బి.స్వాతి | రూ.9,000/- | రూ.15,000/- | |
| 10 | కె.రాధా కుమారి | రూ.9,000/- | రూ.15,000/- | |
| 11 | కె.శ్రీనివాసరావు | రూ.9,000/- | రూ.15,000/- | |
| 12 | కె.స్వరూప రాణి | రూ.9,000/- | రూ.15,000/- | |
| 13 | జె.సునీత | రూ.9,000/- | రూ.15,000/- | |
| 14 | పి.నాగలక్ష్మి | రూ.9,000/- | రూ.15,000/- | |
| 15 | కె.విజయ భవాని | రూ.9,000/- | రూ.15,000/- | |
| 16 | వి.కిరణ్మయి | రూ.9,000/- | రూ.15,000/- | Under Suspension |
| 17 | డి.జ్యోతి | రూ.9,000/- | రూ.15,000/- | |
| 18 | కమల బాబు | రూ.9,000/- | రూ.15,000/- | |
| 19 | జి.ప్రసాద్ | రూ.9,000/- | రూ.15,000/- | |
| 20 | బి.నాగ రమ్య | రూ.9,000/- | రూ.15,000/- | |
| 21 | ఆర్.లోకేశ్వర రావు | రూ.9,000/- | రూ.15,000/- | |

కనుక, పైన పేర్కొనిన మెప్మా వారి ఉత్తర్వుల మేరకు 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్సు వారి వేతనం రూ.9,000/- ల నుండి రూ.15,000/- లకు పెంపుదల చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచన స్థాయీ సంఘం వారి ముందుంచటమైనది.

(Rc.U3-137147/2009)

13/469- శ్రీమతి జి.మేరీ ప్రశాంతి, సీనియర్ అసిస్టెంటు ది.16-06-2016న గల అర్జీనందు తను హిస్టోరాక్టమికి చికిత్స నిమిత్తము హెల్ప్ హాస్పటల్, విజయవాడ నందు ది.29-05-2016 నుండి ది.04-06-2016 వరకు వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.64,277/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, వారు వారి యొక్క లేఖ యల్.డిస్. నెం.20950(1)/MA-A/2016, తేది.10-11-2016 నందు శ్రీమతి జి.మేరీ ప్రశాంతి, సీనియర్ అసిస్టెంటుకు వైద్య ఖర్చుల క్రింద రూ.53,923/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW(K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, HM&FW(K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.53,923/-లను (యాభై మూడు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి జి.మేరీ ప్రశాంతి, సీనియర్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-129438/2016).

14/470- శ్రీ ఆర్.రామకృష్ణ, వాచ్‌మన్ వారు అర్జీ నందు తను "CAD, TMT+VE, Good LV Function HTN, CAG, LMCA, DVD" కు ఆయూష్ యన్.ఆర్.ఐ. యల్.ఇ.పి.యల్. హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ నందు ది.09-10-2015 నుండి ది.28-10-2015 వరకు చికిత్స చేయించు కొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.2,50,790/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.అమరావతి, విజయవాడ వారు వారి యొక్క లేఖ యల్.డి.స్. 32012(1)/MA-B/2016, Dt. 07-12-2016 నందు శ్రీ ఆర్.రామకృష్ణ, వాచ్‌మన్‌కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.2,00,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW(K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్.నెం.403, HM&FW(K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.అమరావతి, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.2,00,000/-లను (రెండు లక్షల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ ఆర్.రామకృష్ణ, వాచ్‌మన్‌కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C2-159220/2016)

15/471- శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ వారు తన అర్జీనందు “CKD WITH HTN CKD WITH ESRD ON MHD” చికిత్స నిమిత్తము అరుణ్ కిడ్నీ సెంటరు, విజయవాడ నందు ది.05-07-2016 నుండి ది.06-07-2016 వరకు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.19,296/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No. 1011/MR/G7/16, Dt.29-11-2016 నందు శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్‌కు రూ.19,296/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.19,296/-లను (పందొమ్మిది వేల రెండు వందల తొంభై ఆరు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ పి. వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C5-140382/2016).

16/472- జి.ఓ.యం.యస్.నెం.191, యం.ఎ. & యు.డి(డి.1) డిపార్టుమెంటు, ది.31-08-2015 ప్రకారము ది.31-01-2017న 60 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చెయ్యబోవుచున్న శ్రీ జె.నాగేంద్రరావు, సూపరింటెండెంట్ గారికి గవర్నమెంటు వారి ఉత్తర్వుల సంఖ్య నెం.51, Dt.08-05-2015గా గల 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/004673/SP/2016-17/P-2/2016-17, Dt.11-01-2017 నందు, ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) శ్రీ జె.నాగేంద్రరావు, సూపరింటెండెంట్ గారికి పదవీ విరమణ పింఛను నెలకు రూ.29,945/- లు చొప్పున ది.01-02-2017 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/- లు ఒకే మొత్తముగాను,

3) కుటుంబ పింఛను నెలకు రూ.29,945/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేది నుండి 7 సంవత్సరముల తరువాత, లేదా ది.04-01-2022 వరకు, ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి ది.05-01-2022 నుండి నెలకు రూ.17,961/- ల చొప్పున శ్రీ జె.నాగేంద్రరావు, సూపరింటెండెంట్ గారి భార్య అయిన శ్రీమతి జె.సావిత్రికు చెల్లించబడును.

4) శ్రీ జె.నాగేంద్రరావు, సూపరింటెండెంట్ గారు ది.31-01-2015న అప్పటి వరకు అమలులో ఉన్న 58 సంవత్సరాల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు, వారికి పదవీ విరమణ అనంతరము నెలవారీ పింఛను జూలై-2015, నుండి ఆగష్టు-2015 వరకు, = 2 నెలలకు మాత్రమే చెల్లించబడినది, చెల్లించబడిన ఫించను మొత్తము రూ.55,722/-, మాత్రమే, మరి ఏ యితర పింఛను లాభములు చెల్లించబడలేదు.

5) ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.191, M.A. & U.D. (D1-Department), Dt.31-08-2015న వయో పరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయో పరిమితికి పెంపుదల చేసిన కారణముగా, శ్రీ జె.నాగేంద్రరావు, సూపరింటెండెంట్ గారు ది.01-09-2015న తిరిగి విధులలోనికి Rc.C1-141673 / 2015, Dt.19-09-2015 గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు, వారికి 01-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయడమైనది, సదరు జి.ఓ. ప్రకారము వారికి 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను లాభములను, 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేయు సందర్భముగా మంజూరు చేయబడు లాభముల నుండి మినహాయింపు చేయబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ జె.నాగేంద్రరావు, సూపరింటెండెంట్ గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-157642/2016) (ENo.137124/2017).

17/473- ది.30-06-2016న రిటైర్ అయిన శ్రీమతి యం. మేరి, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.3124 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ./యం.పి./004646/యస్.పి/పి.2/2016-17, Dt.06-08-2016 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.01-07-2016 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.7,04,968/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి యం. మేరి, రిటైర్డ్ పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.3124నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-128786/2016)

18/474- ది.30-06-2016న రిటైర్ అయిన శ్రీ ఎస్. రామస్వామి, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.3175 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ./యం.పి./004623/ యస్.పి / పి.2/ 2015-16, Dt.01-07-2016 నందు

ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.14,880/-లు చొప్పున డి.01-07-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.5,50,226/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.14,880/-లు చొప్పున మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా డి.30-06-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి డి.01-07-2021 నుండి నెలకు రూ.8,928/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ ఎస్. రామస్వామి, రిటైర్డ్ పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.3175నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-126728/2016)

19/475- డి.30-06-2016న రిటైర్ అయిన శ్రీ జె. పూర్ణచంద్రరావు, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.2091 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ./యం.సి./004642/యస్.పి/పి.2/2016-17, Dt.06-08-2016 నందు ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,550/-లు చొప్పున డి.01-07-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,85,922/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.18,550/-లు చొప్పున మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా డి.30-06-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి డి.01-07-2021 నుండి నెలకు రూ.11,130/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ జె. పూర్ణచంద్రరావు, రిటైర్డ్ పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.2091నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-131735/2016)

20/476- డి.30-06-2016న రిటైర్ అయిన శ్రీమతి అప్పాయమ్మ, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.4161 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ./యం.సి./004647/యస్.పి/పి.2/2016-17, Dt.06-08-2016 నందు ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.14,945/-లు చొప్పున డి.01-07-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.5,52,630/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.14,945/-లు చొప్పున మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా డి.30-06-2021 వరకు ఏది ముందైతే అంత వరకు, తదుపరి డి.01-07-2021 నుండి నెలకు రూ.9,702/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి అప్పాయమ్మ, రిటైర్డ్ పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.4161నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-134066/2016)

21/477- ది.30-06-2016న రిటైర్ అయిన శ్రీమతి కె.నాగేంద్రమ్మ, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.3915 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఏ./యం.పి./004622/యస్.పి/పి.2/2015-16, Dt.01-07-2016 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1)పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,028/-లు చొప్పున ది.01-07-2016 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.6,29,648/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి కె.నాగేంద్రమ్మ, రిటైర్డ్ పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.3915నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F11-122182/2016)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.
నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.08-02-2017 బుధవారం ఉదయం గం.11.00 లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి**
**అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

**22/478-** విజయవాడ నగరపాలక సంస్థలోని **53వ డివిజన్ నందు గల గుజ్జల సరళాదేవి కళ్యాణమండపము, సింగ్‌నగర్, విజయవాడనకు** లీజుకు కేటాయించుటకుగాను టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుటకు టెండరు నోటీసు జారీచేయుటకు అనుసరించవలసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము కనీస గుడ్‌విల్, అద్దెలు నిర్ణయించి యిందుతో జతచేయబడిన Annexure-I మరియు Annexure-IIలలో పొందుపరచటమైనది.

గతములో G.O.Ms.No.56 MA & UD (J1) Department, dt.05-02-2011 ప్రకారము గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము నేల మరియు మొదటి అంతస్థునకు సంవత్సరమునకు కనీస అద్దెను రూ.8,55,000/-లుగా లెక్కించటమైనది. ఆ ప్రకారము, అనేక పర్యాయములు టెండరు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఏ ఒక్కరు టెండరులో పాల్గొనుటకు ఆసక్తి చూపలేదు. సదరు కళ్యాణ మండపము సంవత్సరమునకు పైగా లీజుకు కేటాయించలేదు.

నగరపాలక సంస్థ లీజులపై ఆర్థిక వనరులు సమకూర్చుకొనవలసియున్నందున, ప్రభుత్వము వారు తదుపరి గుడ్‌విల్ బేసిస్ క్రింద జారీచేయబడిన G.O.Ms.No.21 M.A. & U.D. (J2) Department, dt.18-01-2013 Revised Guidelines ప్రకారము గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము నేల మరియు మొదటి అంతస్థునకు సంవత్సరమునకు కనీస అద్దెను రూ.6,11,042/-లుగా లెక్కించటమైనది.

కావున, పైన తెలిపిన ప్రకారము, గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము నేల మరియు మొదటి అంతస్థునకు సంవత్సరమునకు కనీస అద్దెను **రూ.6,11,042/-లుగా మూడు సంవత్సరముల** లీజు కాలమునకు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు జారీచేసి, టెండర్లను ఆహ్వానించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-126874/2011)

23/479- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కర్మల భవనములను, కమ్యూనిటీ హాల్సు మరియు కళ్యాణ మండపములను ప్రస్తుతము ఎస్టేట్ సెక్షన్ వారు నిర్వహించుచున్నారు.

ప్రస్తుతము, లీజుకు కేటాయించని కమ్యూనిటీ హాల్సును, కర్మల భవనములను లీజు కేటాయించుట కొరకు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించు నిమిత్తము టెండర్లను ఆహ్వానించుటకు టెండరు నోటీసు జారీచేయవలసి ఉన్నది.

గతములో G.O.Ms.No.56 MA & UD (J1) Department, dt.05-02-2011 ప్రకారము నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూలు ఎక్కువగా ఉన్నందున, ఈ క్రింది తెలిపిన కమ్యూనిటీ హాల్సు మరియు కర్మల భవనమునకు టెండరు నోటీసులను జారీచేసి, పలుమార్లు దినపత్రికల నందు ప్రకటనలు యిచ్చి, టెండరు కం బహిరంగ వేలము నిర్వహించిననూ ఏ ఒక్కరూ ఆసక్తి చూపక, టెండర్లను దాఖలు చేసియుండలేదు. అందువలన, సదరు కర్మలభవనమును మరియు కమ్యూనిటీ హాలులను సంవత్సరకాలము నుండి లీజు కేటాయించబడలేదు. సదరు భవనముల వివరములు:

1) కండ్రిక కమ్యూనిటీ హాలు, 59వ డివిజన్, ఫ్లాట్ నెం.2520ఎ దగ్గర.
2) రాధానగర్ కమ్యూనిటీ హాలు, 58వ డివిజన్, విజయవాడ.

3) వాంబేకాలనీ H బ్లాక్ కమ్యూనిటీ హాలు, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ.
4) NSC బోస్ నగర్ కమ్యూనిటీ హలు, 59వ డివిజన్, విజయవాడ.
5) హరిజనవాడ కమ్యూనిటీ హలు, భవానిపురం, 27వ డివిజన్, విజయవాడ.
(27వ డివిజన్ హరిజనవాడలో నివసించు షెడ్యూల్డ్ కులముల సభ్యులు మాత్రమే టెండరులో పాల్గొనవలెను)
6) బాలాజీ నగర్ కర్మల భవనము, 14వ డివిజన్, కృష్ణలంక, విజయవాడ.

కమ్యూనిటీ హాల్సు, కర్మల భవనము యొక్క లీజులు యితర లీజుల కేటగిరిలోకి వచ్చును. యితర లీజుల కేటాయింపు గుడ్‌విల్ (Non Refundable Advance) తీసుకొనకుండా ఒక సంవత్సరపు అద్దెల నిర్ణయముపై లీజులు కేటాయించుట జరుగుచున్నది.

పైన తెలియజేయబడిన లీజులు కేటాయించకపోవుట వలన నగరపాలక సంస్థ ఆదాయమును కోల్పోవలసి వచ్చుచున్నందున మరియు ఆదాయ వనరులను పెంపొందించు ఆవశ్యకత ఉన్నందున, ప్రభుత్వము వారు గుడ్‌విల్ బేసిస్ క్రింద జారీచేయబడిన G.O.Ms.No.21 MA & UD (J2) Department, dt.18-01-2013 Revised Guidelines ప్రకారము, సదరు కర్మలభవనమును మరియు కమ్యూనిటీ హాలుల అప్‌సెట్ వాల్యూలను లెక్కించటమైనది.

సదరు కమ్యూనిటీ హాల్సు, కర్మల భవనములకు సంవత్సరపు కనీస అద్దెలను G.O.Ms.No.56 MA & UD (J1) Department, dt.05-02-2011 ప్రకారము లెక్కించిన అద్దెలను Column No.5లోను మరియు G.O.Ms.No.21 MA & UD (J2) Department, dt.18-01-2013 Revised Guidelines ల ప్రకారము లెక్కించిన అద్దెలను Column No.6లోను సూచించటమైనది. సదరు వివరములను ఈ క్రింది పట్టికలో తెలియజేయటమైనది.

**కమ్యూనిటీ హాలు యొక్క వివరములు :**

| వ. నెం. | కమ్యూనిటీ హాలు పేరు | లీజు ప్రాంగణము యొక్క స్థల విస్తీర్ణము చ.గ.లలో | భవనము యొక్క విస్తీర్ణము చ.అ.లలో | G.O.Ms.No.56 ప్రకారం లెక్కించిన అప్‌సెట్ వాల్యూ అద్దె ఒక సంవత్సరమునకు రూ. | G.O.Ms.No.21 ప్రకారం లెక్కించిన అప్‌సెట్ వాల్యూ అద్దె ఒక సంవత్సరమునకు రూ. |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | కండ్రిక కమ్యూనిటీ హాలు, 59వ డివిజన్, ప్లాట్ నెం.2520ఏ దగ్గర. | 105 | 943 | 1,18,400 | 52,808 |
| 2 | రాధానగర్ కమ్యూనిటీ హాలు, 58వ డివిజన్, విజయవాడ. | 339 | 2426 | 5,86,580 | 2,69,286 |
| 3 | వాంబేకాలనీ 'H' బ్లాక్ కమ్యూనిటీ హాలు, విజయవాడ. | 339 | 2426 | 5,86,580 | 2,69,286 |
| 4 | NSC బోస్ నగర్ కమ్యూనిటీ హాలు, 59వ డివిజన్, విజయవాడ. | 214 | 1505 | 3,54,530 | 1,71,200 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 5 | హరిజనవాడ కమ్యూనిటీ హాలు, భవానీపురం, 27వ డివిజన్, విజయవాడ. (27వ డివిజన్ హరిజనవాడలో నివసించు SC సామాజిక వర్గము వారు మాత్రమే టెండరులో పాల్గొనవలెను) | 122 | 1100 | 3,94,800 | 2,42,840 |
| 6 | బాలాజీ నగర్ కర్మలభవనము, 14వ డివిజన్, కృష్ణలంక, విజయవాడ. | 153 | 1375 | 3,00,000 | 2,29,500 |

పై వివరణ దృష్ట్యా, నగరపాలక సంస్థ ఆదాయ వనరులను పెంపొందించుకొనవలసిన ఆవశ్యకత ఉన్నందున, సదరు కర్మలభవనమును మరియు కమ్యూనిటీ హాలులను లీజులకు కేటాయించుటకు G.O.Ms. No.21 MA & UD (J2) Department, dt.18-01-2013 Revised Guidelines ప్రకారము లెక్కించగా Column No.6లో సూచించిన సంవత్సరపు అద్దెలను పరిగణనలోకి తీసుకొని టెండర్లను ఆహ్వానించుటకు టెండరు నోటీసు జారీచేసి, టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N4-151287/2015)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి ఎ. నాగకుమారి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 08-02-2017

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

****

ది.08-02-2017 బుధవారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు : డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.08-02-2017 బుధవారం ఉదయం గం.11-00 లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/457 | -- | ధృవీకరించటమైనది. |
| 2/458 | -- | అంచనాలు ఆమోదయోగ్యముగా లేనందున తిరస్కరించటమైనది. |
| 3/459 | -- | ఆమోదించటమైనది. |
| 4/460 | -- | రికార్డుల పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. |
| 5/461 | -- | రికార్డుల పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. |
| 6/462 | -- | రిమార్కులు ఉన్న వారిని పెండింగ్‌లో ఉంచి అర్హత గల వారికి ప్రమోషన్ ఇచ్చుటకు తీర్మానించటమైనది. |
| 7/463 | -- | కిలోమీటరుకు రేటు చెల్లించు ప్రాతిపదికన లేదా ట్రిప్పు వైజ్‌గా ఎంత ఖర్చు అగునో పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించటమైనది. |
| 8/464 | -- | కిలోమీటరుకు రేటు చెల్లించు ప్రాతిపదికన లేదా ట్రిప్పు వైజ్‌గా ఎంత ఖర్చు అగునో పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించటమైనది. |
| 9/465 | -- | ఆమోదించటమైనది. |
| 10/466 | -- | ఆమోదించటమైనది. |
| 11/467 | -- | ఆఫీసు వారి సూచన ఆమోదించుచూ 11 మంది డాక్టర్లను కార్పోరేషన్ ఆసుపత్రులలో వారి సేవలు వినియోగించుకోవలసినదిగా తీర్మానించటమైనది. |

| | | |
|---|---|---|
| 12/468 | -- | ఆఫీసు వారి సూచన ఆమోదించుచూ మెప్మా వారితో సంప్రదించి EPF, ESI మొదలగు రికవరీలు వీరికి వర్తించునో లేదో తెలుపవలసినదిగాను, మెప్మా వారి నుండి రీయింబర్సుమెంటు వచ్చునట్లు చర్యలు తీసుకోవలసినదిగా ఆఫీసు వారిని కోరుతూ తీర్మానించటమైనది. |
| 13/469 నుండి 21/477 వరకు | -- | ఆమోదించటమైనది. |
| | **<u>అదనపు అంశములు</u>** | |
| 22/478 | -- | ఆమోదించటమైనది. |
| 23/479 | -- | ఆమోదించటమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.